క్లుప్తంగా

8 నుంచి బ్రహ్మోత్సవాలు

కూసుమంచి: మండలంలోని జీళ్లచెరువులో గల శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 8 నుంచి 13వ తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి, ఈఓ కొత్తూరి జగన్మోహన్‌రావు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 12వ తేదీన స్వామి వారి తిరు కల్యాణాన్ని నిర్వహించనుండగా.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు పాల్గొంటారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఎన్నికల విధులపై నిర్లక్ష్యం చేయొద్దు


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మాణిక్‌రావ్

నేలకొండపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల విధులపై నిర్లక్ష్యం చేయొద్దని తహసీల్దార్ జె.మాణిక్‌రావ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతీ దరఖాస్తును పరిశీలించాలని, గ్రామాలలో శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు వివాదాస్పద వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. రేషన్‌కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ పక్కాగా ఉండాలని ఏ చిన్న తప్పిదం చేసినా బాధ్యులు అవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఎం.యర్రయ్య, ఈజీఎస్ ఏపీఓ ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, ఏఎస్సై సీతారాములు, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో బైక్ దొంగలు?

నేలకొండపల్లి: వివిధ ప్రాంతాల్లో బైక్‌ల చోరీలకు పాల్పడుతున్న నలుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మండలంలోని నాచేపల్లి, మంగాపురంతండా గ్రామాలకు చెందిన యువకులు రాష్ట్రంలో పలు చోట్ల బైక్‌లు చోరీలకు పాల్పడుతున్న వారిని బుధవారం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. వారి వద్ద నుంచి బైక్‌లు స్వాధీనం చేసుకున్నారని సమాచారం. కానీ ఈ విషయంపై పోలీసులు స్పష్టత ఇవ్వలేదు.

సన్మానం

ఖమ్మంసహకారనగర్: నూతనంగా ఎన్నికైన టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్‌తో పాటు టీజీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు పెద్దినేని శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులను సన్మానించారు. బుధవారం టీఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో ఫైర్ సర్వీసెస్ అసోసియేషన్ రిటైర్డ్ ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా నాయకులు విజయకుమార్ జైపాల్, ఎర్ర రమేష్, తాళ్లూరు శ్రీకాంత్, లలిత కుమారి, రాధికారెడ్డి, ఫైర్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.కృష్ణమూర్తి, మీరా సాహెబ్, కోశాధికారి దారం లక్ష్మీనారాయణ, సలహాదారులు మోహనరావు, గుడిపూడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సంక్రాంతికి వస్తున్నాం
వినోద	మదగజరాజా
సాయిరాం	డాకు మహారాజ్
ఆదిత్య	గేమ్ చేంజర్
శ్రీనివాస	డాకు మహారాజ్
సినీ గెలాక్సీ	ఏజెంట్ గై001

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	34		20
బెండకాయ	48	పాలకూర	3
పచ్చిమిర్చి	24		20
కాకర	48	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	48	తోటకూర	3
దొండ	26		20
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	38		20
గోరుచిక్కుడు	48	మెంతికూర	2
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		40
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	28		25
క్యాప్సికం	54	-ఖమ్మం వ్యవసాయం	

ఇక మరింత మెరుగు..!


దివ్యాంగుల కాలనీలో సీసీ రోడ్డు వేసేందుకు సిద్ధం చేస్తున్న కూలీలు

57వ డివిజన్‌లో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం
- ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు ప్రణాళికలు
- స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు
- బడి, దవాఖానా కావాలని స్థానికుల డిమాండ్

నిధులు మంజూరు కాక..

57వ డివిజన్‌లో రమణగుట్ట, దివ్యాంగుల కాలనీ, జగ్జీవన్‌రామ్ కాలనీ తదితర ప్రాంతాలు ఉన్నాయి. అయితే ఇందులో దివ్యాంగుల కాలనీ, రమణగుట్ట కింద ప్రాంతాల్లో ఏ చిన్న వర్షం పడినా రోడ్లపై నడవలేని పరిస్థితి ఉండేది. అభివృద్ధికి సరిపడా నిధులు మంజూరు కాక అస్తవ్యస్తంగా ఉండేది. దీంతో పాలకులు దీనిపై దృష్టి సారించి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం సీసీ రోడ్లు, డ్రెయినేజీలను నిర్మిస్తుండగా.. ఇప్పటి వరకు కార్పొరేటర్ ఎండీ రఫీదా ముస్తఫా చొరవతో రూ.4 కోట్ల వరకు నిధులు కేటాయించినట్లు తెలిసింది.

బడి, దవాఖానా కోసం..

డివిజన్‌లో వందలాది పేద కుటుంబాలు నివసిస్తుండగా.. వారి పిల్లలు చదువుకునేందుకు స్థానికంగా ఒక చిన్న పాఠశాల కూడా లేదు. దీంతో చాలా మంది తమ పిల్లలను చదివించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈనేపథ్యాన రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎన్నెస్పీ క్యాంపులోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇటీవల 1 నుంచి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలను నిర్మించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇవ్వగా.. స్కూల్ భవన నిర్మాణానికి అధికారులు వ్యయ అంచానాలు రూపొందించారు. ఇక స్కూల్‌తో పాటు హైస్కూల్, బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని స్థానికుల నుంచి డిమాండ్ పెరుగుతోంది.

నగరంలో
అత్యధికంగా పేదలు నివసించే ప్రాంతాల్లో ఒకటైన 57వ డివిజన్ విస్తీర్ణంలో పెద్దదిగా ఉన్నా.. సౌకర్యాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. కనీసం సరైనా రోడ్లు, డ్రెయినేజీలు కూడా లేవు. పెద్దపెద్ద బండరాళ్లు, బురద గుంటలతో అస్తవ్యస్తంగా ఉండేది. రానురాను నగరం విస్తరిస్తుండడంతో ఈ ప్రాంతంలోనూ కొన్నేళ్లుగా పేదలు నివాసముంటున్నారు. కాగా, ఈ డివిజన్‌లో ప్రభుత్వ స్థలం ఎక్కువగా ఉండగా.. అవి అన్యాక్రాంతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు మంత్రి తుమ్మల హామీ ఇవ్వగా.. స్థానికులు స్కూల్‌తో పాటు ఓ దవాఖానా నిర్మించాలని కోరుతున్నారు.
– ఖమ్మం మయూరి సెంటర్

ఖాళీ స్థలాలు ఉన్నా..

డివిజన్ పరిధిలో సాగర్ కాలువ పక్కన, గుట్టపై ప్రభుత్వ స్థలాలు అధికంగా ఉన్నా.. అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ భూములను ఆక్రమిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది తమకున్న పట్టాలను చూపించి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తుంటే.. మరికొంత మంది గుట్టలను తొలగించి నిర్మాణాలు చేపట్టారు. ఇంత ప్రభుత్వ స్థలం ఉన్నా కనీసం బడి, దవాఖానా, గుడి నిర్మించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడడంతో పాటు ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించుకున్న రామాలయానికి స్థలం కేటాయించి, ఆధునీకరించేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు.


పాఠశాల ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు సూచిస్తున్న స్థలం

అభివృద్ధికి కృషి..



డివిజన్ అభివృద్ధి కోసం గతంలో నిధులు లేవు. ప్రభుత్వం మారిన తర్వాత జిల్లా మంత్రుల చొరవతో డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించేలా కృషి చేస్తున్నాం. వచ్చే నిధులతో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సౌకర్యాలను కల్పిస్తున్నాం. అంతేకాక బడి, దవాఖానా, పార్క్ నిర్మాణం కోసం ప్రణాళికలు చేస్తున్నాం.
– మహ్మద్ రఫీదా బేగం ముస్తఫా, డివిజన్ కార్పొరేటర్

పాఠశాల నిర్మించాలి..



స్థానికంగా ప్రభుత్వ పాఠశాల లేక విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడ ప్రభుత్వ స్థలం చాలా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. బైపాస్ రోడ్డు దాటి ఎన్నెస్పీ క్యాంపులోని స్కూల్‌కు వెళ్లి రావాలంటే ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతాయోనని భయంగా ఉంటుంది. పాఠశాలతో పాటు దవాఖానా నిర్మించాలి.
– దేవి సింగ్, దివ్యాంగుల కాలనీ

సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి..



ఒకప్పుడు రమణగుట్ట, దివ్యాంగుల కాలనీ అంటే మురుగుమయం, గుంతలు, మట్టి రోడ్లతో అధ్వానంగా ఉండేది. ఇప్పుడిప్పుడే డివిజన్‌లోని అన్ని వీధులు సీసీ రోడ్లు, డ్రెయిన్లతో మెరుగుపడుతున్నాయి. పేదలు నివసించే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రభుత్వ పెద్దలు దృష్టి సారిస్తే బాగుంటుంది.
– రవీందర్, స్థానికుడు

రిజర్వేషన్లు అమలు చేయాలి

● మాదిగలకు 11 శాతం..

ఖమ్మం మామిళ్లగూడెం: మాదిగల దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం, సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణలో అమలు చేయడం చరిత్రాత్మకమని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు, రమేష్, లంకా వెంకటేశ్వర్లు, రంజిత్, గుండ్ల రత్నబాబు, కనకం తదితరులు పాల్గొన్నారు.

● బీసీ జనాభా ప్రకారం..

బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ హక్కుల సాధన జిల్లా సమితి డిమాండ్ చేస్తూ బుధవారం డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు సింగు నర్సింహారావు మాట్లాడుతూ.. బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతోపాటు నిధులు కేటాయించి వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ఖర్చు చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ బిల్లుపెట్టి ఆమోదించాలని, బీసీ భవన్ నిర్మించాలని, కేంద్ర బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. నాయకులు మేకల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరావు, నాయకులు గాదె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


డీఆర్‌ఓకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కాకరవాయిలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు మినహా మిగిలిన ఐదు గ్యారంటీల్లో కొన్ని ఇంకా ప్రారంభమే కాలేదన్నారు. ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, మండల నాయకులు శ్రీనివాసరెడ్డి, పెద్ద వెంకటేశ్వర్లు, శ్రీను, లింగయ్య, సత్యం, నగేష్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐటీ అవగాహన ఒప్పందం

ఖమ్మంసహకారనగర్: విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు సీఎస్‌ఆర్ బాక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఐబీఎం సంస్థతో ఎస్‌బీఐటీ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన సదస్సులో ఒప్పందంతో పాటు విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. మూడేళ్ల ఈ ఒప్పందంలో సుమారు 80 వేల కోర్సులను విద్యార్థులు ఉచితంగా అభ్యసించవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజ్‌కుమార్ తెలిపారు. సీఎస్‌ఆర్ బాక్స్ ఫౌండేషన్ సీనియర్ ఎంగేజ్‌మెంట్ అసోసియేట్ రాజగోపాల్‌నాయుడుతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్లు ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసరావు, ఏవీవీ శివప్రసాద్, జె.రవీంద్రబాబు, ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

‘ఉపాధి’కి బడ్జెట్ తగ్గించడం సరికాదు


నేలకొండపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం సరికాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు అన్నారు. దీనికి నిరసనగా బుధవారం సంఘం ఆధ్వర్యాన బడ్జెట్ పత్రాలను కాల్చివేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధి పథకాన్ని నిర్వీరం చేసేందుకే పేదల సొమ్మును పన్నుల రూపంలో కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, కే.వీ.రెడ్డి, పెద్దపాక మల్లేశ్వరరావు, కోటేశ్వరరావు, వెంకటనర్సయ్య, వెంకటప్పయ్య, ఆంజనేయులు, జి.వెంకటేశ్వర్లు, నారాయణ, సామాల మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న సంఘం నాయకులు

తప్పుల తడకగా బీసీ జనగణన

ఖమ్మం మామిళ్లగూడెం: తప్పుల తడకగా బీసీ జనగణన ఉందని, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ అన్నారు. బుధవారం 37వ డివిజన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాన్ని 60 ఏళ్లుగా ఏకచిత్రాధిపత్యంగా పాలించి, అప్పుడు జనగణన ఏమైందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఒక్క పేదవాడికి రేషన్‌కార్డు, ఇల్లు గాని ఇవ్వలేదని ఆరోపించారు. పేదల పక్షపాతి మోదీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇకనైనా ప్రజా సంక్షేమం మీద దృష్టి పెట్టి ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ఆకుల కిరణ్, శేఖర్, సుధాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది


సమావేశంలో మాట్లాడుతున్న బొందయ్య

నేలకొండపల్లి: ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసిందన్నారు. ఎస్సీ, బీసీ సంఘాల నాయకులు బచ్చలకూరి నాగరాజు, కుక్కల హనుమంతరావు, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, సూరేపల్లి రవి, కడియాల నరేష్, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘ యూత్ అధ్యక్షుడిగా రామకృష్ణ

కూసుమంచి: తెలంగాణ యాదవ మహాసభ యూత్ విభాగం మండల అధ్యక్షుడిగా పాలేరుకు చెందిన శీలం రామకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం సంఘం జిల్లా అధ్యక్షుడు కూరాకుల నాగభూషణం, యూత్ అధ్యక్షుడు జడ మల్లేష్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణను వారు అభినందించి సంఘ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

అఖిలపక్ష కార్మిక, రైతు సంఘాల నిరసన

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి, అసంఘటిత రంగానికి కేటాయింపులు పెంచాలని అఖిలపక్ష కార్మిక, రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈమేరకు బుధవారం ఖమ్మం అంబేడ్కర్ సెంటర్ (జెడ్పీసెంటర్)లో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, ఐఏకేఎస్, ఏఐపీకేఎస్, ఏఐపీకేఎంఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నున్నా నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండీవై పాషా, టీయూసీఐ జిల్లా నాయకుడు సీవై పుల్లయ్య, ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ఐ.వెంకన్నలు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ కేవలం కార్పొరేట్‌లకు మాత్రమే అనుకూలంగా ఉందని, సామాన్యులకు లాభం చేకూరేలా ఏ ఒక్క అంశం లేదన్నారు. ఉత్తరప్రదేశ్, పంజాబ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన నల్ల చట్టాలను రద్దు హామీని మరిచారన్నారు. కనీస మద్దతు ధర చట్టం కోసం పోరాడుతున్న రైతులపై పోలీసులతో దాడి చేయించారని, రైతు సంఘం నాయకుడు జగ్జీత్ సింగ్ దలేవాల్ 50 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసిన పట్టించుకోలేదన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలని, అసంఘటిత రంగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలన్నారు. ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో అఖిల పక్ష కార్మిక, రైతు సంఘాల బాధ్యులు, నాయకులు బీజీ క్లెమెంట్, గాదె లక్ష్మీనారాయణ, కొత్తా సీతారాములు, నరాల నరేష్, పాల్వంచ కృష్ణ, విష్ణు, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రం, పి.రమ్య, ఆవుల వెంకటేశ్వర్లు, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, కె.శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, జానకిరాములు, సుబాహన్, పటేల్, మోహన్‌రావు, మాధవరావు, జహనరెడ్డి, సైదరావు, వెంకటేశ్వర్లు, జాకీరుద్దీన్, ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక, రైతు సంఘాల నాయకులు

ఎస్సీ వర్గీకరణపై మాల మహానాడు ఆగ్రహం

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు సంఘాల ఆధ్వర్యాన ఖమ్మం అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ.. రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీలను విభజిస్తూ దళితులను విభజించి పాలించే కుట్రలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన శాస్త్రీయంగా లేదని ఆరోపించారు. రాష్ట్ర కో కన్వీనర్ పల్లా రాజశేఖర్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు సూచనలు కూడా పరిగణలోకి తీసుకోకుండా తప్పుడు కులగణనతో ఏకపక్షంగా వర్గీకరించారని, దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ.. ఎస్సీల రిజర్వేషన్లు 20 శాతానికి పెంచకుండా ప్రస్తుతం ఉన్న 15శాతం ఆధారంగా విభజించారని, మాలలను అణచివేసే కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కొట్టే సుధాకర్, దాసరి శ్రీనివాస్, తొగరు భాస్కర్, చింతమల్ల గురుమూర్తి, రెంటాల ప్రసాద్, జిమ్మి వీరబాబు, పేరం మల్లయ్య, తలారి రాధాకృష్ణ, కరాటే వేణు, గొట్టముక్కుల శ్రీనివాస్, మేనయ్య రమేష్, చింతల వెంకటేశ్వర్లు, ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: కార్మిక వర్గానికి అనుకూలంగా ఉన్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా రూపొందించడాన్ని నిరసిస్తూ ఆర్టీసీ కార్మిక సంఘం ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యాన బుధవారం ఖమ్మం డిపో గేట్ వద్ద కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి బత్తినేని హనుమంతరావు మాట్లాడుతూ.. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, రీజనల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండు మాధవరావు మాట్లాడుతూ.. ‘విద్యుత్ బస్సులు, ప్రజలు–ఆర్టీసీ పై ప్రభావం’అనే అంశంపై ఈ నెల 7న శుక్రవారం సాయంత్రం ఖమ్మం డిపో వద్ద జరిగే బహిరంగ సదస్సులో అన్ని సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, బుగ్గవీటి లింగమూర్తి, కుక్కల కృష్ణయ్య, బొక్కా నాగిరెడ్డి, ఆర్.వీరబాబు, బండి పుల్లయ్య, రమా, జొన్నలగడ్డ జయశ్రీ, గౌస్ పాషా, లాల్ బీ, జ్యోతి, రేణుక, శోభారాణి, రమణకుమారి, షేక్ జానీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


ఖమ్మం డిపో గేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

అన్నం ఫౌండేషన్‌కు మహిళ అప్పగింత


ఖమ్మంలీగల్: మతిస్థిమితం లేని మహిళను బుధవారం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యాన అన్నం ఫౌండేషన్‌కు అప్పగించారు. రఘునాథపాలెంకు చెందిన బోరిమల్ల అన్నమ్మ తన కుమార్తె వసంతకు మతిస్థిమితం లేక ఇబ్బందులకు గురి చేస్తోందని జిల్లా న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించింది. ఆమెకు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు కాగా.. ఇద్దరు కుమారులు మృతిచెందారు. కాగా, వసంత భర్త కొత్తగూడెంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. అయితే వసంతకు గత ఏడేళ్లుగా మతిస్థిమితం లేకపోవడంతో వైద్యులకు చూపించినా బాగుపడకపోవడంతో తన భార్యను అత్త అన్నమ్మ వద్ద వదిలాడు. ఈనేపథ్యాన ఇక్కడా ఇబ్బందులకు గురి చేస్తుండడంతో అన్నమ్మ అభ్యర్థన మేరకు సంస్థ కార్యదర్శి ఇరువర్గాలను పిలిచి మాట్లాడాక అన్నం ఫౌండేషన్‌కు అప్పగించారు.

పాలాభిషేకాలు..

● ప్రధాని మోదీ చిత్రపటానికి..

రఘునాథపాలెం: కేంద్రంలో ప్రధాని మోదీ ఆధ్వర్యాన ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ మండల బీజేపీ అధ్వర్యాన బుధవారం రఘునాథపాలెంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు గుత్తా వంశీ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా వెంకయ్య, సీనియర్ నాయకులు కోటేరు మోహన్‌రెడ్డి, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యుడు మణి, ఎస్సీ మోర్చా సభ్యులు ఈర్లపు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా బాలాజీ, రామచంద్రయ్య, నరసింహారావు, రఘునాథపాలెం బూత్ అధ్యక్షుడు రమేష్, శ్రీను, యశ్వంత్, పాల్గొన్నారు.

● సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి..


కూసుమంచి: సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

రఘునాథపాలెం/కూసుమంచి/ఖమ్మంవన్‌టౌన్: ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అమలు చేసిన సందర్భంగా ఎస్సీ, బీసీ, మైనార్టీ కులాల ఆధ్వర్యాన బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈనేపథ్యాన రఘునాథపాలెం మండలం చిమ్మపుడిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోనెబోయిన పాపయ్య ఆధ్వర్యాన, కూసుమంచితో పాటు ఖమ్మంలోని 25వ డివిజన్‌లో పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా బీసీ సంఘ నాయకులు బండారు శ్రీనివాస్, దాసరి పూర్ణ, అనిశెట్టి గిరి, సంపటం నరసింహారావుతో పాటు కందికొండ శ్రీనివాస్, ఏరువా కృష్ణమూర్తి, గార్ల వెంకన్న, బొడ్డు మధు, కాజా, కంబాల అచ్యుత, పద్మావతి, సంధ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పర్మిసెట్టి నరేష్ షేక్.రహీం, పావురాల రాముడు, పావురాల వెంకన్న, పొన్నం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ..

● తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసెస్ క్యాలెండర్లు..


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

తిరుమలాయపాలెం: తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసెస్ సంఘం క్యాలెండర్‌ను బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుంబూరి సునీల్‌రెడ్డి, దొడ్డ పుల్లయ్య తిరుమలాయపాలెం తహసీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సిబ్బందికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం క్యాలెండర్లు, డైరీలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీవీ రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

● కేవీపీఎస్ క్యాలెండర్లు..

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కుల వివక్ష పోరాట సమితి జిల్లా క్యాలెండర్‌ను బుధవారం ఎంపీడీఓ సిలార్‌సాహెబ్, ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాంఘిక సంస్కరణ ఉద్యమ మహానుభావుల ఫొటోలతో ముద్రించడం అభినందనీయమన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు శ్రీను, మండల అధ్యక్ష, కార్యదర్శులు సోంపాంగు రాము, దాసరి మహేందర్, తుల్లూరి నాగేశ్వరరావు, బింగి రమేష్, హరీష్, ఉప్పలయ్య, శంకర్, కొమ్ము నాగేశ్వరరావు, సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.